షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక


సంపుటి : 1 సంచిక : 342 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 30 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 342 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 30 October 2024 PAGES : 8 PRICE : 5/-



## ఈ దీపావళి చారిత్రాత్మకం

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఈ రోజు దేశం ధన్‌తేరస్ పండుగ, ధన్వంతరి జయంతి వేడుకలు జరుపుకుంటుంది
- పండుగ సమయంలో ప్రజలంతా తమ ఇంటికి కావాల్సిన కొత్త వస్తువులను కొనుగోలు చేస్తారు.
- దేశంలోని వ్యాపారవేత్తలకు నేను ప్రత్యేకంగా శుభాకాంక్షలు




## విమానాలకు బాంబు బెదిరింపుల వెనుక మహారాష్ట్ర వ్యక్తి..!

- ఉగ్రవాదంపై పుస్తకం రాశాడట..!
- గత 13 రోజుల్లో దాదాపు 300పైగా బెదిరింపులు
- ఫేక్ బాంబు బెదిరింపుల వెనుక సదరు వ్యక్తి హస్తం ఉన్నట్లు సమాచారం.
- సదరు వ్యక్తి 2021లో ఓ కేసులో అరెస్టయ్యాడు
- ఒకే ఉగ్రవాదంపై ఒక పుస్తకాన్ని రాశాడు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సమావేశమైన

# సీఎం చంద్రబాబు

- గవర్నర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో శాంతి భద్రతలపై గవర్నర్ జస్టిస్ నజీర్‌కు సీఎం వివరించినట్లు తెలుస్తుంది.
- ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది
- అలాగే బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాలను సైతం ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలతో పాటు రాష్ట్రంలో శాంతి భద్రతలపై గవర్నర్ జస్టిస్ నజీర్‌కు సీఎం వివరించినట్లు తెలుస్తుంది. అలాగే బుధవారం జరగబోయే అసెంబ్లీ సమావేశాల కార్యచరణ గురించి గవర్నర్‌కు సిఎం చంద్రబాబు విపులీకరించినట్లు సమాచారం. గత సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టలేదన్న సంగతి అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అలాగే బడ్జెట్‌లో పొందుపరిచిన అంశాలను సైతం ఈ సందర్భంగా గవర్నర్‌కు సీఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం. - మిగతా3లో



## కపిల్ దేవ్‌ను కలవడం ఎంతో సంతోషం కలిగించింది

- ఏపీ సీఎం చంద్రబాబు
- ఇవాళ ఉండవల్లి వచ్చిన మాజీ క్రికెటర్ కపిల్ దేవ్
- సీఎం చంద్రబాబుతో ఆసక్తికర సమావేశం
- అమరావతిలో గోల్ఫ్‌కోర్స్‌పై చర్చించామన్న సీఎం చంద్రబాబు
- ఏపీని నికార్సయిన స్పోర్ట్స్ హబ్ గా తయారుచేస్తామని వెల్లడి

**విజయవాడ**

భారత క్రికెట్ ఆణిముత్యం కపిల్ దేవ్ నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఉండవల్లి వచ్చిన కపిల్ దేవ్ కు సీఎం చంద్రబాబు హార్దికస్వాగతం పలికారు. కపిల్ తో భేటీపై చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "మన దిగ్గజ క్రికెటర్, ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా చైర్మన్ - మిగతా3లో



## వారు అబద్ధాలు ఆడడం బాధించింది

- వైఎస్సార్ అభిమానులకు విజయమ్మ సంచలన లేఖ
- జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారంపై విజయమ్మ బహిరంగ లేఖ
- రచ్చకెక్కిన జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారం
- ఓ తల్లిగా తనకు ఇద్దరు బిడ్డలూ సమానమేనన్న విజయమ్మ
- బిడ్డలకు ఆస్తులు సమానంగా పంచాలన్నది కూడా నిజమని వెల్లడి
- ఆస్తుల వృద్ధిలో జగన్ కష్టం ఉందనేది నిజం అని స్పష్టీకరణ
- నలుగురు పిల్లలకు ఆస్తులు సమానంగా ఉండాలన్నది వైఎస్సార్ ఆదేశం



## వైసీపీ హయాంలో ఆబ్కారీశాఖ అక్రమాలపై విచారణ

- ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర
- రాష్ట్రంలో మూడు వేల మద్యం దుకాణాలకు 90 వేల దరఖాస్తులు రాగా ప్రభుత్వానికి మద్యం లాటరీల ద్వారా రూ. 1800 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు.
- మద్యం ధరల తగ్గింపుపై కమిటీ వేశామని, నాణ్యతపాటు తక్కువ ధరకు మద్యం అందించేందుకు కృషి
- త్వరలో కొత్త మద్యం బ్రాండ్లు అందుబాటులోకి తెస్తాం

**అమరావతి**

ఏపీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆబ్కారీశాఖలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టనున్నామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. విశాఖ ఆంధ్ర వర్సిటీలో ఎక్సైజ్ ల్యాబ్‌ను ఎంపీ భరత్‌తో కలిసి సందర్శించారు. అనంతరం విశాఖ జిల్లా పరిషత్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో మూడు వేల మద్యం దుకాణాలకు 90 వేల దరఖాస్తులు రాగా ప్రభుత్వానికి మద్యం లాటరీల ద్వారా - మిగతా3లో

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో

# దేశం అభివృద్ధి

2



- కేంద్రం అన్నివిధాలా సహకరించేందుకు సిద్ధం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- రాజకీయ గొడవలు పంతాలు పట్టింపులను వదిలిపెట్టండి
- కలిసికట్టుగా పనిచేయండి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చండి.
- ఏపీని పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశాలు పుష్కలం
- ఆత్మనిర్భర భారత్ తో దేశం స్వయం సమృద్ధి సాధిస్తోంది
- 2028 నాటికి ఆర్థిక ప్రగతిలో 3వ స్థానానికి భారత్ చేరుకోవడం తథ్యం
- ఎన్ని విమర్శలొచ్చినా లక్ష్యసాధన కోసం పాటుపడుతున్న మహనీయుడు నరేంద్రమోదీ.

**విశాఖపట్నం**

కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజిన్ పాలన కొనసాగుతున్నందున గతంతో పోలిస్తే ఏపీని రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేసుకునే అవకాశాలున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రాజకీయాలను, పంతాలు, పట్టింపులను పక్కనపెట్టి అభివృద్ధికి సహకరించాలని, తద్వారా ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దామని పిలుపునిచ్చారు. ఏపీలో అనేక ప్రసిద్ధ ఆలయాలు, పర్యాటక ప్రదేశాలున్నందున పర్యాటక రంగంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు, ఎన్ని విమర్శలొచ్చినా లెక్క చేయకుండా అనుకున్న లక్ష్యాన్ని - మిగతా3లో



## మంగళగిరి ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలు ప్రారంభించిన ప్రధాని మోదీ

- ఢిల్లీ నుంచి వర్చువల్ గా డ్రోన్ సేవలకు శ్రీకారం
- మంగళగిరి ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్ సీ వరకు వెళ్లిన డ్రోన్
- మహిళ బ్లడ్ శాంపిల్ తీసుకుని తిరిగొచ్చిన డ్రోన్
- 12 కిలోమీటర్ల దూరాన్ని 9 నిమిషాల్లో ప్రయాణించిన వైనం



## దీపోత్సవానికి ముస్తాబవుతున్న అయోధ్య

- 28 లక్షల దీపాలతో ప్రపంచ రికార్డుకు సిద్ధం
- గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది.
- మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు
- రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని భావన

# వారు అబద్ధాలు ఆడడం బాధించింది

**అమరావతి :** ఏపీలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ కుటుంబంలో జరుగుతున్న ఆస్తుల వివాదంపై ఎట్టకేలకు తల్లి విజయమ్మ స్పందించింది. గత కొన్ని రోజులుగా కొడుకు వైఎస్ జగన్ కూతురు షర్మిల మధ్య జరుగుతున్న ఆస్తుల పంపకంపై అసలు నిజాలు వెల్లడిస్తూనే వైవీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డిలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం విజయమ్మ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులకు సుదీర్ఘ లేఖ రాశారు. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే బాధేస్తోందని, జరగకూడనివన్నీ నా కళ్ల ముందే జరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారని, అబద్ధాల పరంపర కొనసాగకూడదనే ఉద్దేశంతో తాను స్పందిస్తున్నానని వెల్లడించారు. జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారం తీవ్ర వివాదం రూపుదాల్చిన నేపథ్యంలో, వారి తల్లి వైఎస్ విజయమ్మ బహిరంగ లేఖ రాశారు. ఓ తల్లిగా తనకు ఇద్దరు బిడ్డలూ సమానమేనని స్పష్టం చేశారు. ఆస్తులు కూడా ఇద్దరికీ సమానం అనేది నిజం అని ఉద్ఘాటించారు. అంతేకాదు, నలుగురు చిన్న బిడ్డలకు ఆస్తులు సమానంగా పంచాలన్న వైఎస్ ఆజ్ఞ కూడా నిజం అని విజయమ్మ పేర్కొన్నారు. "ఆస్తులు వృద్ధిలోకి తీసుకురావడంలో జగన్ కష్టం ఉందనేది నిజం. అన్ని ఆస్తులు కుటుంబ ఆస్తులే అన్నది నిజం. కుటుంబ ఆస్తులను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నది కూడా నిజం. నాన్నా... నీ తర్వాత ఈ లోకంలో పాప (షర్మిల) మేలు కోరే వారిలో నేను మొదటి వాడిని అని ఈ మేరకు వైఎస్ చివరి రోజుల్లో జగన్ ఆయనకు మాట ఇచ్చారు. ఈ నిజం 'నాలో నాతో వైఎస్ఆర్' పుస్తకంలో ఎప్పుడో రాశాను.



రాజశేఖర్ రెడ్డి గారు బతికి ఉండగా ఆస్తులు పంచలేదు... అప్పుడు అవన్నీ కుటుంబ ఆస్తులే. ఆయన బతికి ఉన్న రోజుల్లో ఆస్తులను ఒక్కొక్కరు చూసుకున్నారు. ఆస్తులు పంపకం చేద్దాం అనుకునే సరికి ఆయన ప్రమాదంలో చనిపోయారు. ఈ విషయాలన్నీ తెలిసి కూడా విజయసాయిరెడ్డి అవాస్తవాలు మాట్లాడారు.

రాజశేఖర్ రెడ్డి గారు మరణించాక పదేళ్ల పాటు జగన్, షర్మిల కలిసే ఉన్నారు. ఇక, డివిడెండ్ రూపంలో జగన్ వాటా తీసుకున్నాడు. షర్మిల వాటా కింద జగన్ రూ.200 కోట్లు ఇచ్చాడు. ఒప్పందం ప్రకారం జగన్ కు 60 శాతం, షర్మిలకు 40 శాతం అయితే... ఎంవోయూకి ముందు వరకు సగం సగం డివిడెండ్ తీసుకునేవారు. వీటన్నింటికీ అప్పుడు, ఇప్పుడు నేనే సాక్షి.

"2019లో జగన్ విడిపోదాం అంటూ ఇజ్రాయెల్ లో ఓ ప్రతిపాదన చేశాడు. సీఎం అయిన రెండు నెలల తర్వాత ఈ ప్రతిపాదన చేశాడు. పిల్లలు పెరిగారు... నాకు అల్లుళ్లు వస్తారు... నీకు అల్లుడు, కోడలు వస్తారు... మనం కలిసున్నట్టు వాళ్లు కలిసి ఉండకపోవచ్చు... అందుకే విడిపోదాం అన్నాడు. దాంతో ఆస్తుల పరంగా కుటుంబం విడిపోవాలన్న నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది.

ఆ తర్వాత నా సమక్షంలో జగన్ కు అవి, షర్మిలకు ఇవి అంటూ ఎంవోయూ రాసుకోవడం జరిగింది. జగన్ నోటితో చెప్పి, జగన్ చేత్తో రాసిన ఎంవోయూ అది. పాప (షర్మిల)కు హక్కు ఉంది కాబట్టే రూ.200 కోట్ల డివిడెండ్ ఇచ్చారు... పాపకు హక్కు ఉంది కాబట్టే ఎంవోయూ రాసుకున్నారు. ఎంవోయూ ప్రకారం పాపకు జగన్ ఇవ్వాల్సిన ఆస్తులు గిఫ్ట్ గా ఇస్తున్నవి కావు... జగన్ తన బాధ్యత ప్రకారం ఇస్తున్నవి. రాజకీయాల్లో పాప జగన్ చెప్పినట్టే చేసింది. జగన్ అధికారంలోకి రావడంలో షర్మిల కృషి ఎంతో ఉంది. రాజశేఖర్ రెడ్డి గారు బతికుంటే ఈ ఆస్తుల గొడవ ఉండేది కాదు ఇప్పుడు నేను చెప్పినవన్నీ వాస్తవాలు. ఇది వాళ్లిద్దరి సమస్య... వాళ్లిద్దరే పరిష్కరించుకుంటారు" అని విజయమ్మ తన లేఖలో స్పష్టం చేశారు. "రాజశేఖర్ రెడ్డి గారు బతికుండగానే ఆస్తులు పంచారన్నది పూర్తిగా తప్పు. అది ముమ్మాటికీ ఆస్తుల పంపకం కాదు. నాడు రాజశేఖర్ రెడ్డి గారు చేసింది ఆస్తుల పంపకం కాదు... కొన్ని ఆస్తులను ఇద్దరు బిడ్డల పేరు మీద పెట్టారు. విజయసాయిరెడ్డి అప్పుడు ఆడిటర్ గా ఉన్నారు కదా... ఆయనకు ఈ విషయాలు తెలియవా? ముఖ్యంగా... వైవీ సుబ్బారెడ్డి మా ఇంటి బంధువుగా ఎంవోయూపై సాక్షి సంతకం చేశారు" అని విజయమ్మ తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే మనసుకు చాలా బాధ కలుగుతోందని తెలిపారు. నా కుటుంబానికి ఏ దిష్టి తగిలిందో అర్థం కావడంలేదని విచారం వ్యక్తం చేశారు. జరగకూడనివన్నీ తన కళ్ల ముందే జరిగిపోతున్నాయని, వాటిని అడ్డుకోలేని నిస్సహాయురాలిగా మిగిలిపోయానని విజయమ్మ ఆవేదన వెలిబుచ్చారు. "మా కుటుంబం గురించి ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు మాట్లాడుతున్నారు. ఆస్తుల వ్యవహారంలో నేను ఇలా అందరి ముందుకు రాకూడదనే అనుకున్నాను. కానీ, ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు మాట్లాడుతున్నారు. తెలిసీ తెలియ కొంత... తెలియకుండా కొంత మాట్లాడుతున్నారు. ఇవి కొనసాగరాదు... నా పిల్లలకే కాదు, రాష్ట్రానికి కూడా ఇది మంచిది కాదు. రాజశేఖర్ రెడ్డి గారు... నేను, మా పిల్లలు ఎంతో సంతోషంగా ఉండేవాళ్లం. ఇంటి గుట్టు వ్యాధి రట్టు అంటారు. మీ అందరికీ మీ ఆడబిడ్డగా రెండు చేతులు ఎత్తి మనవి చేసుకుంటున్నాను. మా కుటుంబం గురించి, మా పిల్లల గురించి తక్కువ చేసి మాట్లాడొద్దు" అని విజయమ్మ విజ్ఞప్తి చేశారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో దేశం అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

అధిగమించేలా అహర్నిశలు పనిచేస్తున్న మహనీయుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని కొనియాడారు. మోదీ కృషి ఫలితంగా ఆర్థిక ప్రగతిలో భారత్ 5వ స్థానానికి చేరుకుందన్నారు. 2028 నాటికి భారత్ మూడో స్థానానికి చేరుకోవడం తథ్యమన్నారు. మోదీ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయబోతోందని, ఇప్పటికే దాదాపు 8 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన రోజ్ గార్ మేళా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి సంజయ్ ఈ సందర్భంగా తన చేతుల మీదుగా 110 మందికి ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీ భరత్, స్థానిక మేయర్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు..

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచనల మేరకు, ఆయన కృషివల్ల అనేక మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలనే ధృఢ సంకల్పంలో భాగంగా దేశవ్యాప్తంగా 51 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్నారు. అందులో భాగంగా వైజాగ్ లో జరిగే ఈ కార్యక్రమానికి హాజరుకావడం ఆనందంగా ఉంది. కొత్తగా అపాయిట్ మెంట్ లెటర్లు తీసుకుంటున్న వారందరికీ నా అభినందనలు.

2022 అక్టోబర్ లో రోజ్ గార్ మేళా ప్రారంభమైంది. విశాఖపట్నం లొకేషన్‌లో 110 మంది అభ్యర్థులు అపాయింట్‌మెంట్ లెటర్లు అందుకుంటున్నారు. దేశవ్యాప్తంగా 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని మోదీ ప్రకటించారు. ఇచ్చిన మాట మేరకు ఇప్పటి వరకు 8 లక్షల మందికి అపాయిట్ మెంట్ లెటర్లు ఇచ్చారు. పైరవీలకు తావు లేదు. నోటిఫికేషన్ల పేరుతో జాప్యం చేయడం లేదు. అవినీతి ఆరోపణలు లేకుండా నిర్ణీత గడువులోగా రిక్రూట్ మెంట్ నిర్వహించి పరీక్షల ప్రక్రియను పూర్తి చేసి నియామక పత్రాలు అందజేస్తున్నం. ఏ విభాగంలోనైనా ఖాళీలుంటే ఆ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆ పరిస్థితి రాకూడదనే వెంటవెంటనే భర్తీ చేస్తున్నాం.

మోదీ ప్రధాని కాకముందు ప్రపంచ ఆర్థిక ప్రగతిలో మనదేశం 11వ స్థానంలో ఉండేది. 1990వ దశకంలో దేశం అప్పుల్లో కూరుకుపోయి బంగారం నిల్వలను కుదవపెట్టిన దుస్థితి. మోదీ గారి అద్భుతమైన పాలనా దక్షతవల్ల ఇయాళ 5వ స్థానంలోకి అడుగుపెట్టాం. మరో 4 ఏళ్లలో అంటే 2028 నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానానికి చేరుకుని అమెరికా, చైనాతో పోటీ పడాలనే ముందుకు సాగుతున్న మహానుభావుడు నరేంద్రమోదీ.

ఆత్మనిర్భర భారత్, అంటే మన దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా ప్రతి ఒక్కరూ తమ కాళ్లపై తాము నిలబడటమే. ఆత్మ నిర్భర భారత్. కరోనాతో ప్రపంచమంతా వణికిపోయింది. అమెరికా వంటి అగ్రదేశం కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. అక్కడి ప్రజలు ఆర్థికంగా చితికిపోయారు. కానీ మోదీ దూరదృష్టితో ప్రకటించిన ఆత్మనిర్భర భారత్ ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసింది. ఏ వర్గాలైతే ఉద్యోగాల కోసం అర్రులు చాచాయో. ఆ వర్గాలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని స్టాండప్ ఇండియా ఏర్పాటు చేశారు. స్టార్టప్ ఇండియా, మేక్ ఇండియా పేరుతో వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు, ఈ కామర్స్, ఎంఎస్ఎంఈ, సాంప్రదాయ ఇంధన, సేవా రంగాల్లో అగ్ర దేశాలతో పోటీ పడేలా దూసుకుపోతున్నం.

ఎన్ని విమర్శలొచ్చినా అధిగమిస్తూ నిర్ణీత లక్ష్యాల కోసం పనిచేస్తున్న కృషీవలుడు నరేంద్రమోదీ. కోవిడ్ టైంలో ఎంత ఇబ్బందికర పరిస్థితి వచ్చిందో తెలుసు. అమెరికావంటి అగ్రరాజ్యాలు వణికిపోయాయి. చితికిపోయాయి. కానీ ఆత్మనిర్భర భారత్ తో స్వయం సమృద్ధి సాధించే స్థాయికి తీసుకొచ్చారు. మోదీ విజన్ వల్ల వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. మన దేశ జనాభాకు సరిపడ వడ్లు పండించడంతోపాటు విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే స్థాయిలో ఉన్నం. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా మారింది. ఒకప్పుడు చక్కెర దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసుకునే వరకు వెళ్లినం. నిత్యావసర వస్తువులన్నీ ఎగుమతి చేసే స్థాయికి వచ్చాం. దటీజ్ ఆత్మ నిర్భర భారత్

గతంలో జన్ ధన్ ఖాతాలను ప్రారంభిస్తే. చదువురాని వాళ్లతో బ్యాంకు అకౌంట్లు ప్రారంభిస్తే ప్రయోజనం ఏముందని హేళన చేశారు. కానీ సంక్షేమ పథకాల లబ్ది నేరుగా వారికే అందుతున్నాయి. గతంలో సంక్షేమ పథకాల పేరుతో రూపాయి పంపిస్తే. లబ్దిదారుడికి 15 పైసలు మాత్రమే చేరివి. 85 పైసలు అవినీతి జరిగేది. ఇప్పుడా పరిస్థితి లేదు. వందశాతం సద్వినియోగం అవుతోంది.

ముద్రా లోన్ తో ఎంతో మంది స్వయం ఉపాధి పొందుతున్నరు. 20 లక్షల రూపాయల వరకు రుణం ఇస్తున్నం. ముద్రా లోన్ తీసుకుని ఏం చేయాలే... చదువుకున్నోళ్లు ఇడ్లీ, దోశ బండ్లు, మిర్చి బండ్లు పెట్టుకోవాలా? అని హేళన చేసిన వాళ్లంతా ఇయ్యాల ముద్ర లోన్లతో బాగుపడ్డ ఎన్నో కుటుబాలను చూసి ఆశ్చర్యపోతున్నయ్. ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేట్ రంగంలోనూ లక్షలాది ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఈపీఎఫ్ సంస్థలో ప్రతి ఏటా 20 నుండి 40 లక్షల మంది కొత్తగా రిజిస్టర్ అవుతున్నారు. పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తోంది.

ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు. ఆ తరువాత అభివృద్ధే నరేంద్రమోదీ లక్ష్యం. అందులో భాగంగానే ఏపీకి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారు. పెద్ద ఎత్తున నిధులిస్తున్నారు. ముఖ్యంగా ఇచ్చిన హామీ మేరకు విజయనగరంలో ట్రైబల్ యూనివర్శిటీ. మంగళగిరిలో ఎయిమ్స్, తిరుపతిలో ఐఐటీ, ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేసినం. వైజాగ్ లో ఐఐఎం, ఐఐపీఈ ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ, ను ఏర్పాటు చేసుకున్నం. అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసుకున్నం. రాష్ట్రంలో కొత్తగా ఏకంగా 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసినం. 7 ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణానికి, 3 ఈఎస్ఐ ఆసుపత్రుల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేసినం.

పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడమే కాకుండా దాదాపు రూ.13,500 కోట్లు కేంద్రం ఇప్పటి వరకు మంజూరు చేసింది. అమరావతి డెవలప్ మెంట్ కోసం రూ.15000 కోట్లు ఇవ్వబోతున్నం. ఇప్పటికే 3 వేల కోట్లు విడుదల చేసినం. కేంద్ర భాగస్వామ్యంతో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేసుకోబోతున్నం. భూసేకరణ అయ్యే ఖర్చులో కేంద్ర రాష్ట్రాలు సగం సగం భరించాలి. కానీ రాష్ట్ర పరిస్థితి దృష్ట్యా పూర్తిగా కేంద్రమే భరిస్తుంది. నేషనల్ హైవేస్ విశాఖపట్నం రాయపూర్ ఎక్స్ ప్రెస్ హైవే. ఇదో గేమ్ ఛేంజర్.

# ప్రకాశం నుంచి మరో నేతకు గ్రీన్ సిగ్నల్

**ఒంగోలు :** ఏపీలో రాజకీయాలు వేడెక్కాయి. ఒకవైపు వైఎస్సార్ కుటుంబ ఆస్తి వివాదం నడుస్తుండగా.. మరోవైపు వైసీపీ నేతలు పెద్ద ఎత్తున పార్టీని వీడుతున్నారు ఏపీలో వైసీపీ నేతలు ఒక్కొక్కరు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఇందులో జగన్ కు అత్యంత సన్నిహితులు ఉండడం విశేషం. ఎన్నికల్లో పార్టీ ఘోరంగా ఓడిపోవడంతో పార్టీలో ఉండలేక చాలామంది బయటకు వెళ్తున్నారు. కొందరు టిడిపిలో చేరడానికి ప్రయత్నిస్తుండగా.. మరికొందరు జనసేన బాట పడుతున్నారు. అయితే పదవులు ఉన్నవారు సైతం వదులుకొని మరి క్యూ కడుతుండడం విశేషం. రాజ్యసభ సభ్యులు ముగ్గురితో పాటు మరో నలుగురు ఎమ్మెల్సీలు కూడా పార్టీకి గుడ్ బై చెప్పారు. పదవులు వదులుకున్నారు. మూడు రోజుల కిందట మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ గుడ్ బై చెప్పారు పార్టీకి. ఆమె బాటలోనే పలువురు మహిళా నేతలు సైతం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు తాజాగా జగన్ కు సన్నిహిత నేత ఒకరు పార్టీని వీడేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయనకు టిడిపి నుంచి పెద్ద హామీ ఉన్నట్లు సమాచారం. ప్రకాశం జిల్లాలో జగన్ కు అత్యంత సన్నిహితుడు, సమీప బంధువు బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే పార్టీని వీడారు. జనసేనలో చేరిపోయారు. త్వరలో ఆయనకు జనసేనలో కీలక బాధ్యతలు ఇస్తారని ప్రచారం సాగుతోంది. కాగా వైసీపీ జిల్లా కొత్త అధ్యక్షుడిగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని నియమించారు జగన్. ఇంకోవైపు అదే జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేత, మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి పార్టీ వీడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆయన నెల్లూరు ఎంపీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సన్నిహితుడు. ప్రభాకర్ రెడ్డి పార్టీ మారుతున్నప్పుడే మహిధర్ రెడ్డి సైతం అనుసరిస్తారని టాక్ నడిచింది. కానీ మహిధర్ రెడ్డి మాత్రం వైసీపీలోనే కొనసాగేందుకు అప్పట్లో నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు తాజాగా అదే వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలుగజేసుకోవడంతో టిడిపిలోకి వచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కందుకూరు నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారు మహీధర్ రెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా కూడా పనిచేశారు. ఆయన కుటుంబానికి సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. అయితే ఈ ఎన్నికల్లో మహిధర్ రెడ్డిని తప్పించి.. బుర్ర మధుసూదన్ యాదవ్ కు టికెట్ ఇచ్చారు జగన్. ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించారు మహీధర్ రెడ్డి. ఎన్నికల సమయంలో అసంతృప్తితో రగిలిపోయారు. కానీ ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలిచారు. ఎన్నికల ఫలితాల అనంతరం మహీధర్ రెడ్డి సైలెంట్ గా ఉన్నారు. ఇప్పుడు ఏకంగా పార్టీ మారేందుకు సిద్ధపడుతున్నారు. దసరా వేడుకలకు సంబంధించిన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో జగన్ ఫోటో లేదు. మహీధర్ రెడ్డి కార్యాలయంలో సైతం జగన్ ఫోటోలను తొలగించారు. దీంతో ఆయన పార్టీ మారడం ఖాయమని తేలిపోయింది. ఎప్పటికీ టిడిపి ముఖ్యులు చంద్రబాబు నుంచి మహీధర్ రెడ్డికి ప్రాధాన్యత విషయంలో కీలక హామీ తీసుకున్నట్లు సమాచారం. అయితే పార్టీని వీడుతారని సమాచారం తెలుసుకున్న వైసీపీ నేతలు మహీధర్ రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. మరి మహిధర్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. దీనిపై ఒకటి రెండు రోజుల్లో క్లారిటీ రానుంది.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సమావేశమైన సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

అదే విధంగా ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను సైతం సీఎం హెూదాలో చంద్రబాబు.. గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అందుకు సంబంధించిన కేసులపై తీవ్ర రాజకీయ దుమారం రేగుతుంది. ఆ క్రమంలో నిందితులను అరెస్ట్ చేసిన అంశాలతోపాటు చట్టపరంగా వారిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను సైతం గవర్నర్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. ఇక అసెంబ్లీ సమావేశాల మీదే వీరిద్దరి మధ్య ప్రదానంగా చర్చ జరిగినట్లు తెలుస్తుంది. ఎందుకంటే.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కానీ.. ఆయన పార్టీ ఎమ్మెల్యేలు కానీ ఈ అసెంబ్లీ సమావేశాలకు హజరవుతారా? అనే సందేహం సర్వత్ర వ్యక్తమవుతుంది.

అయితే అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఎమ్మెల్యేగా వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేసేందుకు అసెంబ్లీలో అడుగు పెట్టారు. అనంతరం ఆయన అసెంబ్లీ వైపు రాలేదు. మరోవైపు ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైసీపీ నిర్ణయించినట్లు ఓ చర్చ అయితే పొలిటికల్ సర్కిల్‌లో నడుస్తుంది. ఈ అంశాలన్నింటిపై కూడా గవర్నర్‌తో సీఎం చంద్రబాబు చర్చించారని తెలుస్తుంది. అలాగే బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలంటూ గవర్నర్‌ను సీఎం చంద్రబాబు కోరినట్లు సమాచారం.

## కపిల్ దేవ్ ను కలవడం ఎంతో సంతోషం కలిగించింది

-మొదటిపేజీ తరువాయి

కపిల్ దేవ్ ను, ఆయన బృందాన్ని కలవడం సంతోషం కలిగించింది. ఏపీలో క్రీడా రంగ విస్తరణపై చర్చించాం. అమరావతిలో అంతర్జాతీయ గోల్ఫ్ కోర్స్, గోల్ఫ్ క్లబ్, అనంతపూర్, విశాఖలో ప్రీమియర్ గోల్ఫ్ కోర్స్ క్లబ్ ల ఏర్పాటు గురించి మాట్లాడుకున్నాం. యువతలో గోల్ఫ్ పట్ల ఆసక్తి కలగడానికి, నెక్స్ట్ జనరేషన్ గోల్ఫర్లు తయారుకావడానికి ఈ చర్యలు ఊతమిస్తాయని భావిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా పౌరులకు మరింత మెరుగైన అవకాశాలు, సదుపాయాలు కల్పించడానికి ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ఏపీని నికార్సయిన స్పోర్ట్స్ హబ్ గా మలిచేందుకు కపిల్ దేవ్ వంటి క్రీడా రంగ దిగ్గజాలతో కలిసి పనిచేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటాం" అని చంద్రబాబు వివరించారు.

## మంగళగిరి ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలు ప్రారంభించిన ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ నేడు మంగళగిరిలోని ఆలిండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో డ్రోన్ సేవలను ప్రారంభించారు. ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో ఆయన డ్రోన్ సేవలు ప్రారంభిస్తూ బటన్ నొక్కారు. ఇదే కాకుండా, దేశంలోని మరో 10 ఎయిమ్స్ కేంద్రాల్లోనూ డ్రోన్ సేవలను ప్రధాని వర్చువల్ గా ప్రారంభించారు. బిలాస్ పూర్, రిషికేశ్, బీబీనగర్ (తెలంగాణ), గువాహటి, భోపాల్, జోధ్ పూర్, పాట్నా, రాయ్ బరేలీ, ఇంఫాల్, రాయ్ పూర్ ఎయిమ్స్ కేంద్రాల్లోనూ ఇవాళ డ్రోన్లను ప్రయోగాత్మకంగా పరిశీలించారు. ఈ క్రమంలో, మంగళగిరి ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్ సీ (ప్రజా ఆరోగ్య కేంద్రం) వరకు డ్రోన్ ను పంపారు. పీహెచ్ సీలో ఓ మహిళకు చెందిన బ్లడ్ శాంపిల్ తో డ్రోన్ ఎయిమ్స్ కు తిరిగొచ్చింది. మంగళగిరి ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్ సీకి 12 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ దూరాన్ని డ్రోన్ 9 నిమిషాల్లో ప్రయాణించింది. రోగులకు మెరుగైన వైద్య సేవలు, బ్లడ్ శాంపిల్స్ సేకరణలో డ్రోన్ల వినియోగంపై ఈ మేరకు ప్రయోగాత్మకంగా పరిశీలించారు.

## గంజాయిపై చంద్రబాబు సర్కార్ ఉక్కుపాదం..

అనకాపల్లి: జిల్లాలో పోలీసులు భారీ ఎత్తున గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వి.మాడుగుల, కొత్తకోట పోలీస్ స్టేషన్ల పరిధిలో 448 కేజీల గంజాయి, రెండు కేజీల లిక్విడ్ గంజాయిని జిల్లా పోలీసులు పట్టుకున్నారు. రెండు వేర్వేరు ఘటనల్లో గంజాయి రవాణా చేస్తున్న ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి ఓ లారీ, బొలెరో వాహనం, కారు, ద్విచక్రవాహనం, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుపడిన మత్తుపదార్థాల విలువ రూ.21లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి తుని మీదుగా కేరళ రాష్ట్రానికి గంజాయి సరఫరా చేస్తున్నారన్న పక్కా సమచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. రెండు బృందాలుగా ఏర్పడి వి.మాడుగుల, కొత్తకోట సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో ఐదుగురు కేరళ రాష్ట్రానికి చెందిన వారి కాగా, ఒకరు చింతపల్లి వాసిగా పోలీసులు గుర్తించారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని, దర్యాప్తు చేసి ఈ కేసుతో సంబంధం ఉన్న మిగతా వారినీ అరెస్టు చేస్తామని జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా తెలిపారు. అయితే ఇటీవల అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సర్కార్ గంజాయి వంటి మత్తుపదార్థాల రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. వైసీపీ హయాంలో ఏపీ గంజాయికి హబ్‌గా మారింది. దేశంలో ఏ ప్రాంతంలో గంజాయి పట్టుపడినా దాని మూలాలు మాత్రం ఏపీలో తేలేవి. వైసీపీ నేతలే గంజాయి పండించి, సరఫరా చేస్తున్నారని కూటమి నేతలు అప్పట్లో పెద్దఎత్తున విమర్శలు చేశారు. యువతను మద్యం, గంజాయికి బానిసలుగా మార్చేశారని ధ్వజమెత్తారు. అయితే ఎన్నికల ప్రచార సమయంలో ఏపీలో మత్తుపదార్థాలు సమూలంగా లేకుండా చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే దాని దిశగా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా గంజాయి పండించినా, సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు గంజాయి సరఫరా దారులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. చిన్న అనుమానం వచ్చినా దాడులు చేస్తూ అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతున్నారు.

## వైసీపీ హయాంలో ఆబ్కారీశాఖ అక్రమాలపై విచారణ

-మొదటిపేజీ తరువాయి

రూ. 1800 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. మద్యం ధరల తగ్గింపుపై కమిటీ వేశామని, నాణ్యతపాటు తక్కువ ధరకు మద్యం అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. త్వరలో కొత్త మద్యం బ్రాండ్లు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ల్యాబ్‌లో 9 రకాల పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. గతంలో డిస్టిలరీ,తయారీ సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పారిశ్రామిక వ్యవస్థను వైసీపీ నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరానికి కేంద్రం నుంచి రూ. 12 వేల కోట్లు తీసుకొచ్చామని అన్నారు.

## సరస్వతి పవర్ అనుమతులపై ఆరా

**అమరావతి :** ఇంటి గుట్టు లంకకు చేటని పెద్దలు చెబుతారు. కొన్ని విషయాల్లో గుట్టుగా ఉండాలన్నది దానర్థం. ప్రస్తుతం మాజీ సీఎం జగన్‌కి చెందిన సరస్వతీ పవర్ కంపెనీ విషయంలో ఏం జరిగింది.. జరగబోతోంది?గతంలో సరస్వతి పవర్ కంపెనీకి కేటాయింపులపై ప్రభుత్వం వివరాలు సేకరిస్తోందా? కేటాయింపులు రద్దు చేస్తుందా? లేక సీఐడీ విచారణకు ఆదేశిస్తుందా? జగన్-షర్మిల వివాదంలో కొత్త కొత్త విషయాలు బయటకు వస్తున్నాయా? అవుననే సమాధానం వస్తోంది.జగన్-షర్మిల వివాదం నేపథ్యంలో సరస్వతి పవర్ కంపెనీకి సంబంధించి పూర్తి వివరాలు సేకరిస్తోంది ప్రభుత్వం. వీటిని కేటాయించిన భూములు రద్దు చేయాలని రైతుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. రాజకీయ నేతలు సీఐడీ విచారణకు డిమాండ్ చేస్తున్నారు.ఎన్నో ఏళ్లగా పోరాటం చేస్తున్నారు గురజాల టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు. ఈ కంపెనీకి భూముల కేటాయింపు ఎక్కువ భాగం పల్నాడు ప్రాంతంలో ఉండడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.సరస్వతి పవర్ కంపెనీకి సంబంధించి 1500 ఎకరాల్లో ప్రభుత్వ భూములున్నట్లు తెలుస్తోంది. దీని వ్యవహారాలు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిధిలోకి రావడంతో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.ఆ కంపెనీ భూముల్లో ప్రభుత్వం, కొండ ప్రాంతం, పోరంబోకు, చుక్కల భూములున్నట్లు అంతర్గత సమాచారం. మరో రెండురోజుల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు నివేదిక అందజేయనున్నారు అధికారులు. అటవీ, పర్యావరణ అనుమతులపైనా దృష్టి పెట్టారు.సరస్వతీ పవన్ కంపెనీ భూములపై పోరాటం చేస్తున్నారు టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు. ఈ క్రమంలో గత టీడీపీ సర్కార్ గనుల కేటాయింపును రద్దు చేసింది

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం




## ఇసుక కోసం కొట్టుకున్న వైసీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, అక్టోబర్ 29)

జరుగుమల్లి వైసిపి నాయకులు కొట్టుకున్నారు. ఇరువురు నాయకులు ఇసుకాసురులే. మంగళవారం ట్రాక్టర్లకు ప్రోక్లైన్‌తో ఇసుకను లోడింగ్ చేసే సమయంలో ఇరువురికి మాట మాట పెరిగి ఘర్షణ జరిగింది. దీంతో నాయకులు (తరువాయి 4లో...)

# ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రజలను మోసం చేశారు

- భూమిలిచ్చిన రైతులకు నోటీసులు ఇచ్చారు
- ప్రజలను మభ్యపెట్టి వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేసిన నాటి సీఎం జగన్
- గత ప్రభుత్వం కేటాయించింది కేవలం రూ.170 కోట్లు మాత్రమే
- గత టిడిపి పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు రూ.1373 కోట్లు కేటాయించాం
- ప్రాధ్యాన్యతా క్రమంలో వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి
- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- ప్రాజెక్టుల నిర్వహణపై గత ప్రభుత్వం అలసత్వం
- గత ఐదేళ్లలో అన్నమయ్య,పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ల గేట్లు కొట్టుకుపోయాయి
- రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్
- ప్రకాశం జిల్లాకు సాగు, తాగు నీరు అందించడమే లక్ష్యం
- రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి
- మంత్రి నిమ్మలతో కలిసి వెలిగొండ ప్రాజెక్ట్‌ను సందర్శించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఇంజనీరింగ్ అధికారులు





షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 29)

ప్రకాశం జిల్లా జీవనాడి అయిన వెలుగొండ ప్రాజెక్ట్‌ను ప్రాధ్యాన్యతా క్రమంలో త్వరలో పూర్తి చేసి ప్రకాశం జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించడం జరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రకాశం ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీ బాల వీరంజనేయస్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్స్ చైర్మన్లతో కలసి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు సందర్శించిన అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ, ఎన్డీయే ప్రభుత్వంలో తొలి ప్రాధాన్యత ప్రాజెక్ట్సులో పోలవరం ప్రాజెక్ట్ తరువాత వెలుగొండ ప్రాజెక్ట్ అని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు కు సంబంధించి ఫేజ్-1లో హెడ్ వర్క్స్, రెండు టన్నెల్స్ , ఫీడర్ ఛానెల్, లైనింగ్ వంటి నిలిచినపోయిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రకాశం జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేలా షెడ్యూల్ ను ఖరారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని మంత్రి తెలిపారు. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేలా ముఖ్యమంత్రి ఆదేశాలతో ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఈ రోజు ప్రాజెక్టును పరిశీలించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. 1996 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్ట్ కు భూమి పూజ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు విడుదల చేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. 2014-19లో గత టిడిపి పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు 1373 కోట్లు కేటాయించి, 1319 కోట్లు అనగా 96శాతం ఖర్చు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. 2019-24 కాలంలో గత ప్రభుత్వం 3 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి కేవలం 170 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. గత 5 సంవత్సరాల కాలంలో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఎలాంటి పనులు చేపట్టకనే పనులు అసంపూర్తిగా మిగిలిపోయి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండానే 2024 మార్చి 6న అప్పటి ముఖ్యమంత్రి జాతికి అంకితం చేయడం జరిగిందని మంత్రి అన్నారు. హెడ్ వర్క్స్ సంబంధించి, వాల్ పనులు ఇంకా పూర్తి కాలేదని, అలాగే 1.20 లక్షల క్యూ బిక్ మీటర్ల మట్టిని తొలగించాల్సి వుందని మంత్రి వివరించారు. గత ప్రభుత్వం హయాంలో 11 కిలో మీటర్ల లైనింగ్ పనులు 11 సంవత్సరాలు పట్టిందని, ఇంకా 6.8 కి మీ లైనింగ్ పనులు చేపట్టాల్సి వుందని మంత్రి తెలిపారు. వెలుగొండ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేసేలా షెడ్యూల్‌ను తయారు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ కు సంబంధించి పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు పూర్తి కాకపోయినా, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 880 కోట్ల రూపాయలు (తరువాయి 4లో...)



# తల్లి, చెల్లిని మోసం చేసిన జగన్

### ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేయడా?

### మంత్రి నిమ్మల రామానాయుడు

### ఉత్తుత్తి ప్రారంభోత్సవాలతో జగన్ పబ్బం కట్టారు, ఫీడర్ కెనాల్‌లో నాణ్యత లోపం

### వెలుగొండ ప్రాజెక్టు, ఫీడర్ కెనాల్ సందర్శన సందర్భంగా మీడియాతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు




(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, అక్టోబర్ 29)

వెలిగొండ ప్రాజెక్ట్ పనులను మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్, శాసనసభ్యులు నియోజకవర్గ బాధ్యులు ఎరిక్షన్ బాబుతో కలసి పరిశీలించారు. అనంతరం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ 2014-19 లో గత టిడిపి పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు 1373 కోట్లు కేటాయించి 1319 కోట్లు అనగా 96 శాతం ఖర్చు చేశామన్నారు. గత అయిదేళ్ళ జగన్ పాలనలో 3518 కోట్ల బడ్జెట్ కేటాయించి, కేవలం 170 కోట్లు (0.04 శాతం) మాత్రమే ఖర్చుపెట్టారన్నారు. జగన్ పాలన వెలిగొండ ప్రాజెక్టుకు శాపంగా మారింది. టన్నెల్స్, ఫీడర్ కెనాల్, రిజర్వాయర్ పనులు, నిర్వాసితులకు 880 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా , ఒక రూపాయి కూడా ఇవ్వకుండానే, ఎన్నికలముందు వెలిగొండ జాతికి అంకితం అనడం,జగన్ మార్క్ మోసం, దగా కాదా ? అని ప్రశ్నించారు. రెండో టన్నెల్‌లో తవ్విన రెండు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ చివర భాగాన పోశారు. ఈ మట్టిని తొలగించకుండా నీరు వదలడం సాధ్యం అవుతుందా? రెండో టన్నెల్ 12వ కిలో మీటర్ దగ్గర మూడేళ్ళ క్రితమే టన్నెల్ బోరింగ్ మెషిన్ పాడైపోయి ఉంటే దానిని ఎందుకు బయటకు తీయలేకపోయారు. టిబిఎం మెషిన్ బయటకు తీయకుండా నీళ్ళు ఇవ్వడం సాధ్యమేనా? అన్నారు. రెండు టన్నెల్స్ నుండి 11,500 క్యూసెక్కుల నీరు తరలించాల్సి ఉండగా, కనీసం 10 క్యూసెక్కుల నీరు కూడా తీసుకెళ్ళలేని పరిస్థితి ఉంది. 53 టిఎంసిల సామర్థ్యం ఉన్న నల్లమలసాగర్ లో కనీసం అర టిఎంసి నీరు కూడా నిల్వ చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఏ ప్రాజెక్టుకు వెళ్ళినా జగన్ మోహన్ రెడ్డి విధ్వంశమే కనిపిస్తోంది. ఎందుకంటే కడప జిల్లాకు చెందిన తమ అనుచరుడికి వెలిగొండ హెడ్ రెగ్యులేటర్ పనులు అప్పగించి, పనులు పూర్తి చేయకుండానే నిధులు తీసుకుని వెళ్ళిపోయారన్నారు. 2024 మార్చిలో ప్రాజెక్టుకు భూమిలిచ్చిన రైతులకు సైతం నోటీసులు ఇచ్చి సభకు రాకుండా అడ్డకుని పూర్తి కాకుండానే, 10 క్యూసెక్కులు కూడా రాని వెలిగొండ ప్రారంభోత్సవం అంటూ మోసం చేశారన్నారు. గత ప్రభుత్వం ఒక్కరంటే ఒక్కరికైనా పునరావాసం చేశామని చెప్పే ధైర్యం ఉందా? ఒక్క గ్రామానికి కూడా పునరావాస కాలనీలు నిర్మించి, వారిని తరలించే పని చేపట్టలేదు. ఇది రైతులను మోసం చేయడం కాదా? ఫీడర్ కెనాల్ అధ్వాన స్దితిలో ఉంది. దాని గుండా నల్లమల సాగర్ కు నీరు వదిలితే అది కనీసం అయిదారు చోట్ల తెగిపోయి, రిజర్వాయర్లోకి రాకుండా పోతుందన్నారు. రెండు దశల్లో వెలిగొండ ప్రాజెక్టును వెనువెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారన్నారు. ఫేజ్-1లో హెడ్ వర్క్స్,రెండు టన్నెల్స్ ,ఫీడర్ ఛానెల్, రిజర్వాయర్, రెగ్యులేటర్ వంటి నిలిచినపోయిన పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నాటికి 1.19 లక్షల ఎకరాలకు నీళ్ళు (తరువాయి 4లో...)

## బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ ప్రాంగణంలో డంపింగ్ ఏర్పాటా..!

(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 29)

కంభం పట్టణంలోని కందులాపురం రోడ్డు తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర డంపింగ్ ఏర్పాటు చేశారు అధికారులు. అసలే దోమల బెడద, విష జ్వరాలతో ప్రబలుతున్నా ఇవేమి పట్టనట్టు ప్రవర్తిస్తున్నారని ఇంతకుముందు ఇంటి వద్దకు వాహనం వచ్చి తడిచెత్త పొడిచెత్త తీసుకొని వెళ్ళేవారని ఇప్పుడు ఎక్కడ పడితే అక్కడ డంపింగ్ ఏర్పాటు చేస్తున్నారని సంభంధిత అధికారులు జోక్యం చేసుకొని ఇక్కడి నుంచి డంపింగ్ తీసివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## రక్తదానం చేయడంలో ముందుండాలి

### అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించు....నిండు ప్రాణాన్ని నిలుపు
### పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా
### రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసులు
### శాంతి భద్రతల రక్షణ కై పోలీసులు రక్తాన్ని చిందిస్తారు
### సమాజ శ్రేయస్సుకు రక్తం అందిస్తారు
### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 29)

రక్తదానం చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గవర్నమెంట్ (తరువాయి 4లో...)

# ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రజలను మోసం చేశారు














ఇవ్వాల్సి ఉండగా , ఒక రూపాయు కూడా ఇవ్వకుండానే , ఎన్నికల ముందు ఈ ప్రాంత ప్రజలను మభ్య పెట్టి గత ప్రభుత్వ ముఖ్యమంత్రి వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు కు సంబంధించి 11 గ్రామాలు ముంపునకు గురవుతున్నాయనీ, ఈ గ్రామాలకు సంబంధించి 7 పునరావాస కాలనీలను ఏర్పాటు చేయగా, 5 కాలనీల్లో మౌలిక వసతులు 2014-19 మధ్య కాలంలో కల్పించడమే జరిగిందని, గత ఐదు సంవత్సరాలుగా పునరావాస కాలనీల్లో ఎలాంటి పనులు చేపట్టలేదని మంత్రి వివరించారు. రెండో టన్నెల్‌లో తవ్విన 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ చివర భాగాన పోశారు. ఈ మట్టిని తొలగించకుండా నీరు వదలడం సాధ్యం కాదని మంత్రి అన్నారు. ఈ మట్టిని తొలగించాలంటే కనీసం ఆరు నెలల సమయం పడుతుందన్నారు. రెండు టన్నెల్స్ నుండి 11,500 క్యూసెక్కుల నీరు తరలించాల్సి ఉండగా,కనీసం 10క్యూసెక్కుల నీరు కూడా తీసుకెళ్ళలేని పరిస్దితి ఉంది. 53 టిఎంసిల సామర్ద్యం ఉన్న నల్లమలసాగర్ లో కనీసం అర టిఎంసి నీరు కూడా నిల్వ చేయలేని పరిస్దితి ఉందని మంత్రి వివరించారు.ఫీడర్ కెనాల్స్ పరిస్థితి అధ్వాన స్దితిలో వున్నాయని, వీటిని పూర్తి స్థాయిలో పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్ట్ నిర్వహణకు సంబంధించి ప్రతి సంవత్సరం సుమారు 980 కోట్ల రూపాయలు కేటాయించాల్సి వుండగా, గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు కలిపి కేవలం 225 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. 2024 మార్చిలో ప్రాజెక్టుకు భూమిలిచ్చిన రైతులకు సైతం నోటీసులు ఇచ్చి సభకు రాకుండా అడ్డకుని పూర్తి కాకుండానే , 10 క్యూసెక్కులు కూడా రాని వెలిగొండ ప్రారంభోత్సవం అంటూ ప్రజలను మోసం చేశారని మంత్రి అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ కు త్వరగా పూర్తి చేయుటకు ముఖ్యమంత్రితో చర్చించి నవంబర్ మాసంలో పనుల షెడ్యూల్‌ను తెల్పడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణపై అలసత్వం వహించడంతో రాష్ట్రంలో ని ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ దెబ్బతినే పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్ట్స్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోవడం, పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్ట్స్ గేట్లు కొట్టుకుపోవడం జరిగిందని మంత్రి తెలిపారు. రాబోవు రోజుల్లో వెలుగొండ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయడంతో పాటు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు తాగునీరు అందించడం జరుగుతుంది మంత్రి తెలిపారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రకాశం జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించే లక్ష్యంతో వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి అత్యంత ప్రాధన్యతను ఇచ్చి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, మార్కాపురం, ఎస్ఎన్ పాడు, కనిగిరి, గిద్దలూరు, కందుకూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, దర్శి, యర్రగొండపాలెం నియోజక వర్గ ఇంఛార్జిలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎరిక్షన్ బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, సీఈ శ్యాంప్రసాద్, ఎస్ఈ అబూతలీం, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, వారి కుమార్తె భవ్య నందిని, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్‌తో కలిసి తర్లుపాడు మండలంలోని ప్రఖ్యాత హజరత్ ఖాసిం బాబా దర్గాని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తల్లి, చెల్లిని మోసం చేసిన జగన్




అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. జగన్ తన విష పత్రిక సాక్షికి మాత్రం యాడ్స్ రూపంలో రూ.300 కోట్లు ఇచ్చుకున్నారన్నారు. సాక్షికి ఇచ్చిన ప్రాధాన్యత వెలిగొండ ప్రాజెక్టుకు ఇవ్వలేదన్నారు. ప్రాజెక్టు పరిశీలనలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, కార్పొరేషన్ చైర్మన్‌లు, కలెక్టర్, ఒంగోలు పార్లమెంటు పరిధిలోని టిడిపి ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు, అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక కోసం కొట్టుకున్న వైసీపీ నాయకులు

చొక్కాలు పట్టుకొని కొట్టుకున్నారు. సదరు పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు చేరింది. మిగిలిన వారి సహకారంతో రాజీ కుదిరింది.



## రక్తదానం చేయడంలో ముందుండాలి

జనరల్ హాస్పిటల్ (రిమ్స్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , కిమ్స్ బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మంగళవారం ఎస్పీ ఏ ఆర్ దామోదర్ రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల రక్షణ కోసం పోలీసులు రక్తాన్ని చిందిస్తారని, అదే సమయంలో సమాజ శ్రేయస్సు కోసం కూడా రక్తం చిందిస్తారని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్ధులు, ప్రజలు సుమారు 500 మంది వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, రక్షణ, శాంతియుత వాతావరణానికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాల స్పూర్తితో అన్ని సబ్- డివిజన్ల పరిధిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, రోడ్డు ప్రమాదాలు, కాన్పులు, ప్రాణాంతకరమైన వ్యాధులు, ఇతర ప్రాణాపాయస్థితిలో సరైన సమయానికి రక్తం లభించక చాలా మంది మరణిస్తున్నారని, అందువల్ల అత్యవసర సమయాల్లో మనం రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనని, కావున సమాజ శ్రేయస్సుకు మనమంతా రక్తదానం చేయుటలో ముందుండాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసే విషయంలో ఎలాంటి అపోహలు తారతమ్యాలు పడకుండా ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయుట మంచిదని తెలిపారు. పోలీసులు వారి విధి నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా రక్షణ, సమాజ శ్రేయస్సుకు రక్తాన్ని చిందిస్తారని, ప్రజలు ప్రాణాపాయస్థితిలో ఉన్నపుడు పోలీసు అధికారులు, సిబ్బంది మేము ఉన్నామని భరోసా కల్పిస్తూ తమ రక్తం అందిస్తారని, సేవాతత్పరత, త్యాగ గుణం, దృఢ సంకల్పంతో రక్తదానం చేయడమే కాకుండా ప్రజలకు బ్లడ్ డొనేషన్ ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించి రక్త దానం చేయించుట అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ప్రజలకు జిల్లా ఎస్పీ గారు ఫ్రూట్ జ్యూస్ మరియు బిస్కెట్లను అందజేసారు. సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలను జిల్లా ఎస్పీ అభినందించి, సర్టిఫికేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ(అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, డాక్టర్లు సుబ్బారావు, యూహుల్లాన్, సింధూర, ఎస్బి ఇన్స్పెక్టర్ కె వి రాఘవేంద్ర, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్‌టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## నేడు పాతపాడులో పశువులకు క్యాంపు నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 29) బుధవారం ఉదయం 8:30 కి మండలంలోని పాతపాడు గ్రామం నందు పశువులకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఫెర్టిలిటీ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని పెల్లేరు పశువైద్యాధికారి కృష్ణ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయడం గొర్రెలు మేకలకి నట్టల నివారణ మందులు తాపడం వ్యాధి గ్రస్త పశువులకు తగు చికిత్స చేసి మందులు పంపిణీ చేయడం పశు యాజమాన్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## డిసెంబర్ 15 లోపు నారు పోసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 29)
యనమదల చిట్లూరు రైతు సేవా కేంద్రాల్లో పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరి విత్తనాలు రకాలు ఎప్పుడు వేసుకోవాలో తెలిపారు. నారుమడి యాజమాన్యం వివరించారు. కేఎన్ఎం-1638, ఆర్ఎన్ఆర్ 548 విత్తనాలు నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 లోపు నారు పోసుకోవాలని తెలిపారు. 25 రోజుల నారును నాటుకోవాలన్నారు. భూసార పరీక్షా పాత్రలు యనమాదాలలో రైతులకు అందచేసి వాటి గురించి మండల వ్యవసాయ అధికారి వివరించారు.

## అంగనవాడీ కేంద్రాలకు వాటర్ క్యాన్లు, గ్లాసులు వితరణ



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, అక్టోబర్ 29)
అంగనవాడి కార్యకర్తల అభ్యర్థన మేరకు చిన్నపిల్లలు ఆడుకుంటూ తెలియనితనంగా మట్టి చేతులతో బిందెలో ఉన్న త్రాగునీళ్లను కలుషితం చేస్తున్నారని మండలంలోని 65 అంగనవాడి కేంద్రాలకు కొళాయి కలిగిన వాటర్ క్యాన్లు ఇప్పించమని తెలిపారు. వారి అభ్యర్థన మేరకు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేబీజీ ప్యాలెస్ అధినేత కెబి గురుదేవ్ గారు, శరవణ స్వీట్స్ అండ్ బేకరి అధినేత ఆర్ మురళి దాతల సహాయంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేలూరు పురుషోత్తం, జిల్లా యువ మోర్చా కార్యదర్శి కే ఢిల్లీ ప్రకాష్,జనసేన జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బి ప్రసాద్, బి సుబ్రహ్మణ్యం, మండల ప్రధాన కార్యదర్శి వి సూర్యనారాయణ, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి యేసు, నాయకులు కే అజయ్ కుమార్, వి పురుషోత్తం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలపతి, విజయవర్ధన్‌రావులను విడుదల చేయాలి

### జీవిత ఖైదీల విడుదల సాధన సమితి డిమాండ్

### సచివాలయంలో ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు





(షణ్ముఖ వెలుగు, అమరావతి, అక్టోబర్ 29)
మూడు దశాబ్దాలుగా జీవిత ఖైదీ కఠిన కారకార శిక్ష అనుభవిస్తున్న 1993 చిలకలూరిపేట బస్సు దహనం కేసులో నిందితులు సాతులూరి చలపతిరావు, విజయవర్ధన్‌రావులను మానవతా దృక్పథంతో ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం జనవరి 26 సందర్భంగా స్వేచ్ఛ జీవితం ప్రసాదించి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జీవిత ఖైదీల విడుదల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ పెద్దలను ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాతులూరి చలపతిరావు సతీమణి రమణమ్మ, సీనియర్ జర్నలిస్ట్, సాధన సమితి కన్వీనర్ రంగావజుల భరద్వాజ, విముక్తి చిరుతల కక్షి రాష్ట్ర అధ్యక్షులు బాస మాసపత్రిక ఎడిటర్ ఎంజె విద్యాసాగర్, సామాజిక కార్యకర్త ఎస్ఎన్ భగత్ సింగ్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్ నాగార్జునరెడ్డి, అద్వకేట్ వి పవన్ కుమార్, భీమ్ సేన, నీలాంబరం, తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలి

### కలెక్టర్ ఆనంద్




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 29)
జిల్లాలోని 18 సంవత్సరాలు దాటిన సుమారు 20 వేల మంది నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులను చేయడానికి ఉల్లాస్ (సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసనపై అవగాహన) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ అన్నారు.ఉల్లాస్ పై ఎంపీడీవోలు, ఏపీఎంలకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని డిఆర్డిఏ సమావేశపు హాల్లో మంగళవారం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్షరాస్యులుగా చేయడంలో ఎంపిడిఓలు,వయోజన విద్య ఎ పి ఒ లు పూర్తి సహకారం అందించాలన్నారు.గ్రామాలలో నిరక్షరాస్యులైన స్వయం సహాయ సంఘ సభ్యులు, అంగన్వాడీ ఆయాలు,నైట్ వాచ్మన్లు తదితరులను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాస్యులుగా చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో జిల్లాలోని నిరక్షరాస్యులకు ప్రాథమిక అక్షరాస్యత ,సంఖ్యా శాస్త్రం మాత్రమే కాకుండా 21వ శతాబ్దపు పౌరునికి అవసరమైన క్రిటికల్ లైఫ్ స్కిల్స్ (ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ, అవగాహన) వంటి ఇతర విభాగాలను కూడా అందించడం ఈ పథకం యొక్క లక్ష్యమన్నారు. ఇందుకోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ కూడా



తయారు చేసారన్నారు.జిల్లాలో 2 మండలాల్లో సదరు యాప్ ను ప్రయోగాత్మక టెస్ట్ కూడా చేయడం జరిగిందన్నారు. గతంలో జిల్లాలో సాక్షరత భారత్ ద్వారా నిరక్షరాస్యతను తగ్గించి, అక్షరాస్యతా శాతం పెంచేందుకు అనేక కార్యక్రమాలు జరిగాయన్నారు. ఇప్పటివరకు ఉన్నటువంటి లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు 90% అక్షరాస్యత ఉన్నదని, దానిని వంద శాతం పెంచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో అమలు చేయుటలో ఎంపీడీవోలది కీలక పాత్రయని, అలాగే జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించుటలో వారి పాత్ర గణనీయంగా ఉంటుందన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ఈసారి డిఆర్డిఏ ను కూడా ప్రభుత్వం భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం నవంబర్ మాసంలో రెండు వారాలపాటు నిరక్షరాస్యుల వివరాల కోసం ప్రత్యేక సర్వే నిర్వహించాలన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరిని ఈ సర్వేలో భాగస్వామ్యం చేస్తేనే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ సర్వే కు అమల్లో ఉన్న పథకాలకు ఎటువంటి సంబంధం లేదని ,కేవలం నిరక్షరాస్యులను గుర్తించడానికి మాత్రమే అని వారిలో అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం ఎంపీడీవోలు, ఏపీఎంలు వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు. రాష్ట్రంలోనే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాను ప్రత్యేక స్థానంలో నిలబెట్టే అవకాశం ఉన్నదన్నారు. సర్వే పూర్తయిన తదుపరి స్వచ్ఛందంగా సేవ చేసే చురుకైన యువతను, రిటైర్ అయిన ఉద్యోగులను, ఆసక్తిగల ఔత్సాహితులను ఎంపిక చేసి శిక్షణ కార్యక్రమాలకు వినియోగించేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. గృహాలలో సోలార్ విద్యుత్ ప్లాంట్ లు ఏర్పాటు చేసుకోండి...ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం గురించి పట్టణాలు ,గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గృహ అవసరాలకు వినియోగించుకునేందుకు సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఆసక్తి గల వారిని సంబంధిత వెబ్సైట్లో నమోదు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు.

సబ్సిడీలు, రుణ సౌకర్యం తో పాటు కొన్నాళ్ల తర్వాత విద్యుత్ ను ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా ఆదాయం కూడా పొందవచ్చునన్నారు. కావున మండల స్థాయిలో ఎంపీడీవోలు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజా భాగస్వామ్యం పెంచేందుకు కృషి చేయాలన్నారు.

వయోజన విద్య జిల్లా ఉపసంచాలకులు మహమ్మద్ ఆజాద్ మాట్లాడుతూ... నిరక్షరాస్యులైన స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రభుత్వ బడుల్లో పనిచేసే ఆయాలు, కుక్స్, హెల్పర్లు, నైట్ వాచ్మెన్లు, అంగన్వాడీ వర్కర్లు తదితర లక్ష్య గ్రూపులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అధికారులులందరూ కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలోని ప్రతి అంగన్వాడి సెంటర్ సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు వయోజన విద్యా కేంద్రంగా పనిచేస్తుందన్నారు.ఉల్లాస్ ను పటిష్ఠంగా అమలు చేయడానికి మండల స్థాయిలో ఎంపిడిఓ అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, జిల్లాలోని అందరు ఎంపీడీవోలు, డిఆర్ డిఎ ఏపీఎంలు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీలో చేరండి

### పార్టీ అండగా ఉంటుంది సభ్యులుగా చేరండి

### టిడిపి యువ నాయకుడు ఇండ్ల రామకృష్ణ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 29)
తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని పార్టీ సభ్యులుగా చేరాలని తుమ్మగుంట తెలుగుదేశం పార్టీ నాయకుడు ఇండ్ల రామకృష్ణ, కోరారు, మంగళవారం గ్రామంలో ఐ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, తెలుగుదేశం పార్టీ సభ్యులుగా చేరిన వారికి దేశంలో మొదటిసారిగా బీమా సౌకర్యం కల్పిస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఏదైనా ప్రమాదంలో చనిపోతే బీమా సౌకర్యం ద్వారా ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ పరంగా ముందుకు రావడం జరిగింది అన్నారు. సాధారణ మరణం జరిగితే మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు జాతీయ అధ్యక్షుడు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేస్తున్నారని ఇండ్ల రామకృష్ణ అన్నారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యులుగా చేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల రామయ్య, రమణయ్య, కృష్ణ, రవి, వెంకటేశ్వర్లు, నరబోయిన బ్రహ్మయ్య, శివరామయ్య, ఇండ్ల వెంకటేశ్వర్లు, పయ్యావుల రమణయ్య, మనోహర్, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వంకదారు శ్రీనాథ్ గుప్తాను అభినందించిన ఆదోని కలెక్టర్ మౌర్య భరద్వాజ




(షణ్ముఖ వెలుగు, ఆదోని, అక్టోబర్ 29)
ఆదోని కలెక్టర్ మౌర్య భరద్వాజ గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన వంకదారు శ్రీనాథ్ గుప్తా కు దక్కిన సర్టిఫికేట్ పరిశీలించి అభినందించారు. మంగళవారం జిల్లా కలెక్టర్‌ను శ్రీనాథ్ గుప్త ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తనకు దక్కిన గౌరవ డాక్టరేట్ అవార్డు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆవోపా ద్వారా చేసిన సమాజ సేవలను అడిగి తెలుసుకుని సంతోషం వెలిబుచ్చారు.

## నిమ్మ తోటలను పరిశీలించిన ఉద్యానశాఖ అధికారి ఎం అంజలి




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 29)
మండలంలోని ముప్పళ్ళపాడు గ్రామంలో నిమ్మ తోటల రైతులను ఉద్యాన శాఖ అధికారి ఎం అంజలి పరిశీలించారు. ఆమె రైతులతో మాట్లాడుతూ పాత తోటల పునరుద్దీకరణ గురించి వివరించారు. నిమ్మ తోటలో నిమ్మ కత్తిరింపులు,8 సంవత్సరాల పైబడిన నిమ్మ తోటలలో పునరుద్ధరణ చర్యల గురించి వివరించారు. పనికిరాని కొమ్మలు ఎండు కొమ్మలు కత్తిరించి సూర్య రశ్మీ అందేలా చెట్టును గొడుగు ఆకారంలో తయారు చేయాలన్నారు. దీంతో గాలి చక్కగా అంది చీడపీడలు తగ్గి మంచి దిగుబడి వస్తుందన్నారు. కత్తిరించిన తరువాత బ్లైటాక్స్ మూడు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. బోర్డు పేస్టును రాయాలన్నారు దీనితో బంక కారు తెగుళ్లను, కాండం పగుళ్లను నివారించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకురాలు దేవిరెడ్డి శారద, రైతులు పాల్గొన్నారు.




## డీఆర్వో ఓబులేసును కలిసిన రెవెన్యూ ఉద్యోగులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 29)
నూతన జిల్లా రెవివెన్యూ అధికారి గా భాద్యతలు చేపట్టిన బి చిన్న ఓబులేసుని జిల్లా రెవిన్యూ ఉద్యోగులు, సంఘ నాయకులు మర్యాద పూర్వకం గా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెవిన్యూ పక్షాన అన్ని విధులలో ఎటువంటి అలసత్వం లేకుండా పూర్తిగా జిల్లా అధికార యంత్రాంగానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియచేసినారు. కలిసిన వారిలో పి.మధుసూదనరావు, ఆర్. వాసుదేవరావు, ఎన్వీబీ రాజేష్, బి.యస్. సాయి శ్రీనివాసరావు ప్రవీణ్, అశోక్ కుమార్, సంజీవరావు, యస్. లక్ష్మినారాయణ, షాజహాన్, శీలం శ్రీనివాసరావు, అశోక్, మధు, ఇమ్మనియేలు, రాజు, రమేష్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిలీఫ్ కోసం రూ.4.45 కోట్లు కావాలని ప్రభుత్వానికి లేఖ రాయండి

## జిల్లాకు వచ్చిన 55.61 లక్షల రూపాయల్ని బాధితుల అకౌంట్లో జమ చేయించండి

### నూతన డిఆర్ఓ ఓబులేసుతో దళిత నేత నీలం నాగేంద్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 29)

బిల్లుల్ని క్లియర్ చేయించి, ఎస్సీ ,ఎస్టీ కేసుల్లో బాధితుల అకౌంట్లో రిలీఫ్ జమ చేయించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు నూతన డిఆర్ఓ ఓబులేసును కోరారు. జిల్లాకు నూతన డిఆర్ఓ గా నియమితులైన ఓబులేసును నీలం నాగేంద్రరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగేంద్ర ఎస్సీ ఎస్టీ రిలీఫ్ పెండింగ్ ఫైళ్ళ గురించి, రిలీఫ్ మంజూరులో జరుగుతున్న జాప్యం గురించి డీఆర్ఓతో చర్చించారు. జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు రిలీఫ్ చెల్లించాలంటే సుమారు 5 కోట్ల రూపాయల గ్రాంట్ అవసరమని నాగేంద్ర డిఆర్ఓ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం కేవలం 55.61 లక్షల రూపాయలు మాత్రమే రిలీజ్ చేసిందని, ఈ డబ్బుతో 2022లో నమోదైన అన్ని ఎస్సీ ఎస్టీ కేసుల్లో, కేవలం ఎఫ్ఐఆర్ స్టేజి వరకే రిలీఫ్ ఇచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ సరిపోదన్నారు. అందుకే తాను నేరం జరిగిన తేదీని బట్టి సీనియార్టీ లెక్కించి బాధితులకు రిలీఫ్ ఇవ్వాలని సూచించానన్నారు. ఈ విధానం వల్ల బిల్లుల మంజూరులో పారదర్శకత జవాబుదారితనం ఉంటుందని డిఆర్ఓకు తెలిపారు. బుధవారం జిల్లాకు ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వస్తున్నారని, ఇన్చార్జి మంత్రి దృష్టికి ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ప్రభుత్వ రిలీజ్ చేయాల్సిన రిలీఫ్ బకాయిల అంశాన్ని తీసుకువెళ్లాలని నాగేంద్ర డిఆర్ఓను కోరారు. ఎస్సీ ఎస్టీ కేసు విచారించే విచారణ అధికారి అయిన డి.ఎస్.పి సదరు కేసులో బాధితుల లిస్టు ఎస్పీ కార్యాలయం ద్వారా కలెక్టరేట్కు పంపిస్తే, కలెక్టరేట్ అధికారులు డీఎస్పీ పంపిన లిస్టుని వెరిఫై చేసి నివేదిక ఇవ్వాలని కేసుతో సంబంధం లేని ఆర్డిఓ, సబ్ ఇన్స్పెక్టర్లకు లెటర్ పెడుతున్నారని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. డిఆర్ఓ నుండి లేదా సి సెక్షన్ సూపర్డెంట్ నుండి లభ్యమయ్యే ఎస్సీ ,ఎస్టీ కేసులకు సంబంధించిన సమాచారం కోసం ఆర్డీవోకు లేఖ రాసిన సందర్భాలు ఉన్నాయని నాగేంద్ర చెప్పారు. గతంలో జిల్లాలో డిఆర్ఓగా పనిచేసిన అనుభవంతో గతంలో ఫైళ్లను వేగంగా క్లియర్ చేసినట్టే, ప్రస్తుతం కూడా పెండింగ్ రిలీఫ్ ఫైళ్లను క్లియర్ చేయించాలని నాగేంద్ర డిఆర్ఓని కోరారు. ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్యకు గురైన తూమాటి చెన్నమ్మ కేసులో ఇంతవరకు రిలీఫ్ మంజూరు చేయలేదని నాగేంద్ర డిఆర్ఓ దృష్టికి తీసుకువచ్చారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిలీఫ్ మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతుందని, అడిషనల్ రిలీఫ్ మంజూరు చేయటం లేదన్నారు. స్పందించిన డిఆర్ఓ ఓబులేసు మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు త్వరగా రిలీఫ్ వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల స్టేటస్ గురించి సి సెక్షన్ సూపర్డెంట్ నుండి కేసు వారి ప్రగతిపై నివేదిక తెప్పించుకొని, కలెక్టరేట్ స్థాయిలో జాప్యం జరగకుండా చూస్తానన్నారు. డిఆర్ఓను కలిసిన వారిలో గిరిజన నాయకులు గంట సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# కోడిపందాల స్థావరాలపై దాడి 24 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 29)

వెంకటేశ్వర కాలనీలో కోడిపందాలు ఆడుతున్నారనే సమాచారంపై సీఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కోడిపందాల స్థావరాలపై దాడి చేసి 24 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.76,830లను, కోడి కత్తులను స్వాధీన పరుచుకుని కోర్టులో హాజరుపరచుగా కోర్టు వారు అందరికీ రూ.1450లను జరిమానా విధించారు. తాలూకా పరిధిలో ఎవరైనా కోడిపందాలు గాని, పేకాట గాని నిర్వహించినా, గంజాయి అమ్మకాలు చేసినా, బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు చేపడతామని సిఐ తెలిపారు.

# బెల్ట్ షాపులు నిర్వహించకుండా అడ్డుకోవాలి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 29)

పొదిలి మండలం పరిధిలోని పొదిలి పట్టణంలో 5 వైన్ షాపులు, రూరల్ పరిధిలో 2 వైన్ షాపులు ప్రభుత్వం వారు కేటాయించారు. మండలంలోని ఈ షాపుల లైసెన్సు దక్కించుకున్న వారు ప్రభుత్వం రూల్స్ ప్రకారం కాకుండా అందరు ఒక సిండికేట్గా ఏర్పాడ్డారని, అలా ఏర్పడి వారి ఇష్టానుసారంగా బెల్ట్ షాపులు నడిపి, ప్రజల యొక్క ఆరోగ్యములను ఫణంగా పెట్టి ధనార్జనే ధ్యేయంగా వైన్ షాపులను నిర్వహించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని సీపీఐ పొదిలి మండల పార్టీ సెక్రటరీ కె. వెంకటరత్నం అన్నారు. ఈ షాపుల లైసెన్సు పొందిన వ్యక్తులు సిండికేట్ కాకుండా, బెల్ట్ షాపులు నిర్వహించకుండా అలాగే ప్రభుత్వం వారు ఇచ్చిన ఎంఆర్పి రేట్లకే అమ్మేవిధంగా పొదిలి ప్రొబిహిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన తమరు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కంటైనర్ను పునరుద్ధరించండి

## నెల్లూరు జిల్లా రైతన్నను ఆదుకోవాలి

### నెల్లూరు జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షుడు యాలమూరి రంగయ్య నాయుడు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 29)




శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టు నుంచి గత ప్రభుత్వం తరలించిన కంటైనను తిరిగి ఎన్డీఏ ప్రభుత్వం పునరుద్ధరించాలని నెల్లూరు జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షుడు యాలమూరి రంగయ్య నాయుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం నెల్లూరు జర్నలిస్టు భవన్లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల కాలంలో జిల్లాలో వర్షాలు బాగా పడి పంటలు విపరీతంగా పండే అవకాశం ఉందన్నారు. అయితే పంటలు బాగా బండి నప్పుడు బియ్యం కూడా ఎక్కువగా తయారవుతాయన్నారు. నెల్లూరు జిల్లాలో పండిన బియ్యము ఇతర దేశాలకు ఎగుమతి చేయాలంటే కృష్ణపట్నం పోర్టు ద్వారా పంపించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో అదేవిధంగా జరిగేదన్నారు. గతంలో ఉన్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఈ కంటైనర్ను తొలగించడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ఎక్కడ పండిన ధాన్యాన్ని ఇతర దేశాలకి తరలించాలంటే ఎక్కడో ఉన్న చెన్నై, తూతుకుడి పోర్టుల ద్వారా బియ్యం పంపించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలా చేయడం వల్ల వేయప్రాసాలతో కూడిన పని అని వారు ఆవేదన చెందారు. దీనివలన విపరీతమైన ఖర్చులు పెరుగుతాయి అన్నారు. అవన్నీ కూడా రైతులు మీద అధిక భారం మోపడమేనన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికైనా రైతులు దృష్టిలో పెట్టుకొని తరలి వెళ్లిన కంటైనను తిరిగి కృష్ణపట్నం పోర్టుకు చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ పత్రిక విలేకరుల సమావేశంలో రైతు సంఘం కార్యదర్శి మొనగాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఎంఆర్పి ధరల కంటే అధిక రేట్లకు మద్యం అమ్మితే చట్టపరమైన చర్యలు

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 29)

ఎంఆర్పి ధరల కంటే అధిక రేట్లకు మద్యం అమ్మినా, బెల్టు షాపులు పెట్టినా, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే షాపులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులతో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక రేట్లకు మద్యం అమ్మితే ఆ షాపులను సీజ్ చేసి కేసుల నమోదు చేయాలని, జిల్లాలో బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వాటికీ ఎక్కడి నుండి ఎలా సరఫరా అవుతుందో ఆ లింక్ ను ఛేదించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ నిర్ణీత సమయంలోనే ఓపెన్, క్లోజ్ చేసేలా చేయాలని, నాటు సారాయి, గంజాయి, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలని, ఇతర రాష్ట్రాల అక్రమ మద్యంపై జిల్లాలో ప్రత్యేక నిఘా పెట్టాలని, మద్యం షాపు వద్ద రేట్లను డిస్ ప్లే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, నాటుసారా, లిక్కర్ సంబంధిత పాత కేసులో ముద్దాయిలను ముందస్తుగా బైండోవర్ చేయాలని, ఎక్కువ కేసులు నమోదైతే వారిపై పిడి యాక్ట్ ప్రతిపాదనలు కూడా పంపించాలని, కేసులోని ముద్దాయిలను పట్టుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగుపర్చుకోవాలని, స్థానిక పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు సమన్వయంతో విధులు నిర్వహించాలని, విధినిర్వహణలో అలసత్వం వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు, డిపిఈఓ మొహిద్దీన్, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు ఏఈఎస్ ఎర్ర వెంకట్, మార్కాపురం ఏఈఎస్ బాలయ్య, ఏఈఎస్ ఎన్ఫోర్స్మెంట్ జనార్ధన్‌రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, చీమకుర్తి సీఐ సుబ్బారావు, కనిగిరి సీఐ ఖాజావలి, ఎక్సైజ్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



# స్వయంగా మొక్కలు నాటిన ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 29)

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో మంగళవారం ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ స్వయంగా మొక్కలు నాటడం జరిగింది. ఇటీవల కాలంలో రెండు వారాల పాటు వర్షాలు బాగా కురవడంతో మొక్కలు పెంపకానికి భూమి బాగా అనువుగా ఉంది. దీనితో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించేందుకు తీసుకొని వచ్చిన పలు రకాల మొక్కలు ఎన్.ఎస్.ఎస్.కార్యాలయం వద్ద అందుబాటులో ఉండటంతో ఆయన విద్యార్థుల సహాయ,సహకారాలు లేకుండానే స్వయంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనకు పలువురు సిబ్బంది సహకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో గతంలో వర్షాలకు ముందు పలు కార్యక్రమాల ద్వారా మొక్కలను నాటడం జరిగిందనీ, ఇటీవల కాలంలో రెండు వారాల పాటు వర్షాలు కురవడంతో గతంలో నాటిని మొక్కలు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

### మరుపూరులో రెవెన్యూ సదస్సుకు హాజరైన ఆర్డీఓ అనూష కుమారి






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 29)

భూముల రీ-సర్వే లో జరిగిన అవకతవకలను సరి చేయడం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోష్ అనూష కుమారి అన్నారు. మంగళవారం పొదలకూరు మండలంలోని మరుపూరు గ్రామ సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ-సర్వే జరిగిన గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు అర్జీల రూపంలో తీసుకొని సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. పొరపాటుగా పేర్లు నమోదు అయిన వాటిని కూడా పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. పలువురు రైతులు అర్జీల రూపంలో వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివకృష్ణ, వీఆర్వో గుణశేఖర్, సచివాల సిబ్బంది, టిడిపి నాయకులు కే ప్రభాకర్‌రెడ్డి, కే శ్రీనివాసులురెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం ఆదాయం రూ.4,80,294



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 29)

శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. 7 నెలలకి హుండీ ఆదాయం రూ.4,80,294 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరాజు, కుమార్, రాజేంద్ర, రాజేంద్ర, వెంకట్రామయ్య, అర్చక బృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో బాలల హక్కులు అమలు జరగాలి

## -రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ - సభ్యులు బత్తుల పద్మావతి









(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, అక్టోబర్ 29)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు బత్తుల పద్మావతి మంగళవారం టంగుటూరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటిగా జూనియర్ కళాశాలను సందర్శించి అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం విద్యార్థుల యొక్క విద్యా ప్రగతి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ మరియు స్టాక్ నిశితంగా పరిశీలించారు. బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి అక్కడ స్థితిగతులను పరిశీలించి సంతృప్తి యొక్క పరిచారు. విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ దగ్గర బంధువుల నుండే బాలికలకు ప్రమాదం ఎదురవుతుందని, అందువలన మీకు మీరే రక్షణ ఏర్పరచుకోవాలని అన్నారు. పరిచయం లేని వ్యక్తులకు చనువు ఇవ్వకూడదని సూచనలు చేశారు.క్షేత్రస్థాయిలో బాలల హక్కులను రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, సంబంధిత సిబ్బంది బాలల రక్షణలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. చివరలో భవిత కేంద్రము సందర్శించి అక్కడ వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చెంచు పున్నయ్య,తన్నీరు బాలాజీ, ఎంపీడీవో దేవసేన కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హనుమంతరావు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బంది వీరాంజనేయులు, అనిత, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భూ సమస్యల పై గ్రామసభ, దరఖాస్తుల స్వీకరణ తహసీల్దార్ వి లావణ్య



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 29)

ఉలవపాడు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో మండల రెవెన్యూ అధికారి వి లావణ్య ఆధ్వర్యంలో మంగళవారం రీ సర్వే గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో తహసీల్దార్ మాట్లాడుతూ సర్వేలో ఆన్లైన్ భూమి విస్తీర్ణంలో తప్పులు ఉన్న సర్వే నెంబర్లు ఆన్లైన్లో నమోదు కాకపోయినా పాత లబ్ధిదారులు పేర్లు ఉండి కొత్త వాళ్ల పేర్లు నమోదు కాకపోయినా, భూమి సమస్యలు ఉంటే అర్జీలు పెట్టుకోవచ్చని గ్రామ ప్రజలకు తెలియజేశారు. తద్వారా గ్రామ ప్రజల నుండి 18 అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వి. లావణ్య, గ్రామ సర్పంచ్ యం. సుశీలమ్మ ,పంచాయతీ సెక్రెటరీ కె. పోలయ్య, వీఆర్వో రవికుమార్, సర్వేర్ నాగరాణి, టిడిపి నాయకులు యం హనుమంతరావు, సిహెచ్ విజయకుమార్, కే శేషయ్య, సిహెచ్ హరిబాబు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముప్పళ్ళపాడులో రీ సర్వే గ్రామసభ



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 29)

మండలంలోని రీసర్వే జరిగిన గ్రామాలలో రీ సర్వే వలన కలిగిన ఇబ్బందులను తెలుసుకొని, వారి నుండి అర్జీలు స్వీకరించేందుకు మంగళవారం ముప్పాళ్లపాడు గ్రామంలో తహశీల్దార్ దిలీప్ కుమార్ ఆధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. మొత్తం స్వీకరించిన అర్జీలు 42 కాగా జాయింట్ ఎల్పీఎంలు 17, పట్టాదారు పేరు నమోదుకు14, విస్తీర్ణం సవరణకు 9, పేరు సవరణకు 1, ఇతరములు 2 వెరసి 42 అర్జీలు స్వీకరించడం జరిగింది. గ్రామసభకు సభకు తహశీల్దార్ దిలీప్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ కుమార్రెడ్డి, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ సర్వేయర్ లక్ష్మీ నారాయణ, శ్రీనివాసరెడ్డి, అజీష్, రాజశేఖర్, గ్రామ రెవెన్యూ అధికారి పరశురాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు, చాకిచెర్లలో పొలం పిలుస్తుంది






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 29)

ఉలవపాడు మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామం నందు మంగళవారం పొలం పిలుస్తుంది జరిగింది. కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి బి. జ్యోతి మామిడి తోటల రైతులతో మాట్లాడుతూ నవంబర్ నెలలో పూత రావడానికి తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు మరియు యాజమాన్యం పద్ధతులు గురించి వివరించారు మరియు ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్ , తైవాన్ స్ప్రేయర్ , మినీ ట్రాక్టర్ 50 శాతం రాయితీకి అందుబాటులో ఉన్నాయి అని ఉద్యాన అధికారి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా చాకిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. వరి నారు మల్ల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని బి తిరుమల జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# హ్యూమన్ ఎక్స్ లెన్స్ సెంటర్ ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 29)

స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు సిస్టర్ నివేదిత 158 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మాచర్ల శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమం నందు స్వామి వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్స్ సెంటర్ ను ప్రారంభించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి సెలవుల లో విద్యార్థులు విద్యార్థులకు పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ, కంప్యూటర్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ఈ ఆడిటోరియంను ప్రారంభించినట్లు గోవింద రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన జూలకంటి అక్కి రెడ్డి హాజరై ఆడిటోరియం దాతలు హ్యాపీ ఆర్ట్ ఫౌండేషన్ రామకృష్ణ మరియు అన్నపురెడ్డి తిరుపతి రెడ్డి రెంటచింతల వాస్తవ్యులు తుమ్మ జోజి రెడ్డి అల్లం ప్రతాపరెడ్డి మరియు మాచర్ల ప్రముఖ వైద్యులు గుర్రం రాజశేఖర్ రెడ్డి తో కలిసి హ్యూమన్ ఎక్సలెన్స్ ఆడిటోరియంను ప్రారంభించారు .ఈ సందర్భంగా అతిథులు మరియు దాతలుమాట్లాడుతూ మాచర్ల మరియు తదితర గ్రామ ప్రజలకు మెట్టు గోవిందరెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్యంగా ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు ఎక్సెన్స్ ఆడిటోరియంను ప్రారంభించటం అందులో మమ్ములను భాగస్వామ్యం చేసినందుకు చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు .అంతేకాకుండా మెట్టు గోవింద రెడ్డి మూడు పూటలా నిత్యం అన్న దానం చేయడం, విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేందుకు ప్రయత్నించడం, రక్తదానం చేయడం ,అనాథ శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించడం, ప్రజలకు ఎక్కడ సేవ అవసరమో అక్కడ గుర్తించి వారికి అన్నివేళలా అందుబాటులో ఉండటం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో ఈ స్వామి వివేకానంద సేవాశ్రమానికి మరిన్ని సహాయ సహకారాలు అందజేస్తామని వారు తెలిపారు., అనంతరం హ్యూమన్ ఎక్సలెన్స్ ఆడిటోరియం దాతలను ముఖ్య అతిథులు గోవింద రెడ్డి ఘనంగా సత్కరించారు. అనంతరం అందరికీ భోజన ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబాధ్యక్షులుగా జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల టీచర్ రత్నం టీచర్ , అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీహర్ష కళాశాల డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి , జానీ భాషా , రిటైర్డ్ హెచ్ఎం పాపి రెడ్డి , అందుగుల చంద్రయ్య , రామాంజి , చంద్రా రావు ,చెన్నా రెడ్డి , లాల్ సాహెబ్ , వాసవి క్లబ్ ఆర్యవైశ్య నేతలు లక్ష్మీ , పరిటాల ధనలక్ష్మి , శ్రీ హర్ష కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మౌళిక వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు

## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 29)

మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫర్ అన్నారు. మంగళవారం సమస్య పరిష్కారంలో భాగంగా కనిగిరి పట్టణంలోని రెండవ వార్డు శివనగర్ కాలనీ నందు క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకోగా సిసి రోడ్లు నూతన విద్యుత్ దీపాలు వేయాలని కోరగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ వెంటనే స్పందించి త్వరిత గతిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, స్థానిక నాయకులు సుబ్బారావు, అంజమ్మ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్167(బీ) అవార్డు పై జేసీ విచారణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 29)

జాతీయ రహదారి 167(బీ) నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియలో ధర నిర్ణయం కోసం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ మంగళవారం అవార్డు ఎంక్వయిరీ చేశారు. ఈ రహదారి నిర్మాణం కోసం ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ఆయన కాంపిటీటివ్ అథారిటీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కందుకూరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. కందుకూరుతో పాటు వీ.వీ.పాలెం మండలంలోని నేకునాంపురం, పోకూరు గ్రామాల్లో ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వెంట కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, ఆయా మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు ఉన్నారు.

# మాదిగ రైతు బలవన్ మరణానికి కారకులైన దేశం దుండగులను అరెస్టు చేయాలి

## చింతల శ్రీను కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

## విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్రరావు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 29)

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి ఇలాకాలో మాదిగ రైతు బలవన్ మరణానికి కారకులైన తెలుగుదేశం దుండగులను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బల్లికురవ మండలం చిన్న జమ్మలమడక గ్రామానికి చెందిన చింతల శ్రీనుకి వారసత్వముగా వచ్చిన నాలుగు ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన మన్నేపల్లి వెంకటేశ్వర్లు ముఠా ఆన్లైన్లో పేర్లు మార్చి ఆక్రమించారన్నారు. తన భూమి ఆక్రమణపై చింతల శ్రీను అనేక సంవత్సరములుగా బల్లికురవ తహసిల్దారు బాపట్ల కలెక్టరేట్ చుట్టూ తిరిగాడన్నారు. ఆక్రమణదారుల్ని హక్కు పత్రాలు తేవాలని అధికారులు ఆదేశించిన అగ్రకుల ఆక్రమణదారులు తేలేకపోయారన్నారు. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత హఠాత్తుగా ఆ భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు ఆర్డీవో ముందు చూపెట్టారన్నారు. దానికి తోడు బల్లికురవ పోలీస్ సిబ్బంది కూడా చింతల శ్రీను ని అనేకసార్లు పోలీస్ స్టేషన్కు పిలిపించి భూమి వైపుకు వెళితే కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరించారన్నారు. ఒకవైపు అగ్రకుల ఆక్రమణదారులు మరోవైపు పోలీసుల బెదిరింపులకు భయపడి చింతల శ్రీను అద్దంకిలోని తన బంధువుల ఇంటికి చేరుకున్నాడు. అయినప్పటికీ తెలుగుదేశం ఆక్రమణదారులు పోలీస్ వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఈనెల 21వ తేదీన చింతల శ్రీను అద్దంకిలో తన మరణానికి కారకులంటూ మందూరి వెంకటేశ్వర్లు, డ్రైవర్ బాబు, మన్నేపల్లి వెంకటేశ్వర్లు, మన్నేపల్లి మారుతీరావు, కనపర్తి అర్జున్, ముట్లూరి అంజయ్య, పరిమి సుబ్బారావు పేర్లు చెప్పి తన మరణానికి వీళ్లే కారణమని సెల్ఫీ వీడియో తీసుకొని పురుగుమందు తాగాడన్నారు. అంతటా హుటాహుటిన చింతల శ్రీనును అద్దంకిలోని గొట్టిపాటి హాస్పటల్లో చేర్పించారన్నారు. పోలీస్ కేసు పెట్టనంటేనే హాస్పిటల్ లో ట్రీట్మెంట్ ఇస్తానని డాక్టర్ గొట్టిపాటి సత్యనారాయణ బాధితున్ని బెదిరించాడన్నారు. ప్రాణాన్ని రక్షించుకోవాలనే కోరికతో పోలీస్ కేసు పెట్టకుండానే గొట్టిపాటి హాస్పటల్లో నాలుగు రోజులు చింతల శ్రీను చికిత్స పొందాడు 1,50,000 బిల్లు వసూలు చేసిన డాక్టర్ గొట్టిపాటి చింతల శ్రీను ఆరోగ్యం క్షమించడంతో ఒంగోలు రిమ్స్ హాస్పటల్ కు పంపించాడన్నారు. చింతల శ్రీను మాట్లాడలేని స్థితిలో అతని కొడుకు ఒంగోలు రిమ్స్ లో అవుట్ పోస్ట్ పోలీసులకు స్టేట్మెంట్ ఇచ్చాడన్నారు. దాని ప్రకారం అద్దంకి పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ కేసుగా నమోదయిందన్నారు. చింతల శ్రీను అనే మాదిగ రైతు బలవన్ మరణానికి కారకులైన సెల్ఫీ వీడియోలు చెప్పినప్పటికీ మందూరి వెంకటేశ్వర్లు, డ్రైవర్ బాబు పేర్లు ఎఫ్ఐఆర్లో పోలీసు వారు చేర్చలేదు చీరాల ఇన్చార్జి డిఎస్పి నాయక్ ఒంగోలు వచ్చి ఒంగోలు రిమ్స్ వద్ద చింతల శ్రీను బంధువుల దగ్గర స్టేట్మెంట్ కూడా తీసుకున్నాడు అన్నారు. భూ ఆక్రమణలు సహించం కక్ష పూరిత రాజకీయాలు చేయమంటున్న చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇలాకాలో జరిగిన ఆన్లైన్ భూ ఆక్రమణ రికార్డు మార్పిడితో చింతల శ్రీను బలవన్మరణానికి కారకులైన తెలుగుదేశం అగ్రకుల దుండగులను అరెస్టు చేయాలి వారి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్రేషియా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన గిరిజన రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు, అద్దంకి నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు అంకం కిరణ్ కుమార్, కాకుమాను రవి, పులి వికాస్, అక్కయ్య వెంకటేశ్వర్లు, యోగియ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


# విస్తృత పర్యటన ... నిశిత పరిశీలన






**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 29)**

వెలిగొండ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు క్షేత్రస్థాయి పరిస్థితిని మంగళవారం పరిశీలించారు. ఇందుకోసం సోమవారం రాత్రే ఆయన దోర్నాలలోని ఈ ప్రాజెక్టు గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. మంగళవారం ఉదయం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయులు, ఒంగోలు ఎం.పీ. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, బిఎన్ విజయ్ కుమార్, కందుల నారాయణరెడ్డి, ముత్తుమల అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, యర్రగొండపాలెం, దర్శి టీడీపీ ఇన్‌ఛార్జిలు గూడూరి ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, తదితరులు గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. అనంతరం 9.30 గంటలకు అందరు కలిసి వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్ పరిశీలించారు. ఇప్పటివరకు పనులు కొనసాగిన తీరు, పెండింగ్ పనులపై అధికారులతో చర్చించారు.





**మండుటెండలో ద్విచక్ర వాహనాలపై...**

అనంతరం వీరు కడపరాజుపల్లె గ్రామం వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువకు ఇటీవల వర్షాల వలన పడిన గండి, కోతలను పరిశీలించారు. కాలువ కట్టపైన కారులు వెళ్లే అవకాశం లేకపోవడంతో మండుటెండలోనూ వీరు రెండున్నర కిలోమీటర్ల దూరం ద్విచక్ర వాహనాలపై వెళ్లి వాటిని పరిశీలించారు.



**గొట్టిపడియ గ్యాప్, ఇంటేక్ వెల్ పరిశీలన...**

అనంతరం గొట్టిపడియ డ్యామ్, ఇంటేక్ వెల్ నిర్మాణ పనులను వీరు పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నీటి స్టోరేజీ వివరాలను అధికారులు ఈ సందర్భంగా మంత్రులకు, ప్రజాప్రతినిధులకు వివరించారు. ఇక్కడ నీటి స్టోరేజ్ వలన భూగర్భ నీటిమట్టం పెరగడంతో పాటు ముంపు, పునరావాస అంశాలను కూడా వారికి తెలియజేశారు. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెలిగొండ ప్రాజెక్టు పూర్తి నమూనాను మంత్రులు పరిశీలించారు. ఈ ప్రాజెక్టు వలన కలిగే తాగు, సాగునీటి ప్రయోజనాలు, ఇతర వివరాలను ప్రాజెక్ట్స్ ఎస్.ఈ. అబూత్ అలీమ్ ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు. మధ్యాహ్నం 3:30 గంటల వరకు క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పనులను మంత్రులు పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం చీఫ్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్‌తో కలిసి ఇక్కడకు వచ్చి స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.



## కొండాయపాలెంలో గ్రామసభ



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 29)**

రీ సర్వే భూసమస్య పరిష్కార గ్రామ సభలో భాగంగా రీ-సర్వే పూర్తయిన గ్రామాలలో రోజుకో గ్రామం చొప్పున గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం మండలంలోని కొండాయపాలెం గ్రామ సచివాలయం నందు తహాశీల్దార్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ (సన్నేబోయిన మాధవి -సుబ్బారావు) అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో తహాశీల్దార్ మాట్లాడుతూ రీ-సర్వేకి సంబంధించి గ్రామస్థులు అర్జీల రూపంలో అందించిన సమస్యలను చట్ట ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామసభను ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ సభలో మండల సర్వేయర్, వీఆర్ఓ, గ్రామ సర్వేయర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 29)**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని 20వ వార్డు సాగర్ నీళ్ల ట్యాంకుల వద్ద జరుగుతున్నన్న పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలో మెరుగైన పారిశుధ్యం కల్పించుటకు ఎంతైనా ఆవశ్యకత ఉందని అన్నారు.అపరిశుభ్రమైన ప్రాంతములో చిల్లచెట్లను జె సీ బి సహాయంతో తీయడం జరిగింది.మున్సిపల్ కార్మికులందరూ కష్టపడి ఐక్యంగా పనిచేస్తే తప్పక మంచి ఫలితాలు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, కార్యదర్శి శేఖర్, మేస్త్రీలు ఖాదరవల్లి ,రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.





## కంప్యూటర్ జ్ఞానంతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చును





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 29)**

పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు కంప్యూటర్ ల్యాబ్ ఇనాగురేషన్ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్ చైర్మన్ యస్.రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా చైర్మన్ రాజుని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం వారు ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ రాజు సార్ మాట్లాడుతూ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వల్ల విద్యార్థుల్లో ఆసక్తి, ఇంట్రెస్టింగ్ నాలెడ్జ్ పెరుగుతుందని, విద్యార్దులకు ఉపయోగపడేలా అన్ని సాఫ్ట్వేర్ ప్రోగ్రామ్స్ అందుబాటులో ఉన్నాయి అని. విద్యార్థులు మంచి అవగాహన స్ఫూర్తితో ముందుకు రావాలని, వాటిని సద్వినియోగ పరుచుకొని వారు ఉన్నత స్థాయికి చేరుతారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు,యాజమాన్యం వారు ,రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివ రాజు, హరిష్ చంద్ర, పాఠశాల ఇన్చార్జి లు గౌరీ, నాగజ్యోతి,బాజీ, శ్రీలక్ష్మి రెడ్డి, అంజి నాయక్, శ్రీనివాసరాజు, తదితర పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గార్లపేట, వేమవరంలో పొలం పిలుస్తోంది

### ఏఓ వెంకటేష్



**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, అక్టోబర్ 29)**

మండలంలోని గార్లపేట మరియు వేమవరం అను రెండు గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి వ్యవసాయ , అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మద్రిపూడి మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ తెలిపారు. వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. గార్లపేట మరియు వేమవరం గ్రామాలల్లో క్షేత్రస్థాయిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కంది పంటలల్లో రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి, కంది పంటలల్లో రైతుల తెలిపిన సమస్యలను గుర్తించి పంటలలో వచ్చే కుచ్చు తెగులు నివారణకు ప్రోపర్గేట్ 400 మి. లీ., ఫెనాజాక్విన్ 500 మీ. లీ, స్పైరొమేసిఫిన్ 240 మీ. లీ ఒక ఎకరానికి పిచికారీ చేయాలనీ, వేరు కుళ్ళు నివారణకు బ్లైటాక్స్ ను ఒక లీటర్ నీటిలో 3.0 గ్రా. కలిపి మొదలు బాగా తడిచే విధంగా పిచికారీ చేయాలనీ సూచించారు మరియు రైతులకు చీడపీడ నివారణ చర్యలు తెలిపారు. ఖరీఫ్ 2024 ఈ క్రాప్ సంబందించిన ఫిజికల్ అక్నాలెడ్జమెంట్ పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. అలాగే వ్యవసాయ, అనుబంధ శాఖలు వారు కూడా సంబంధించిన సమాచారం రైతులకు అవగాహనా చేశారు. ఈ ముఖ్య కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, మార్కెటింగ్ సిబ్బంది,గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఏ స్వాతి, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com